నర్సింహా, కాలనీ వాసులు ఉన్నారు.

# యువతకు ఉపాధి కల్పించాలి



ఎంఎస్ఎంఈ బృందంతో ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ప్రతినిధులు

దుండిగల్: గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎన్ఆర్డీసీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తం అన్నారు. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి 'లైవ్లీ హుడ్ బిజినెస్ ఇంక్యూబేటర్' సెంటర్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు సమావేశమయ్యారు. మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ సంస్థ (ఎంఎస్ఎంఈ) సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం ఇంక్యూబేటర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సెంటర్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు విషయంపై అవగాహన కల్పించడంతో పాటు అర్హత ప్రకారం రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.లక్ష్మీ నారాయణ, ఎన్ఐఎం ప్రొఫెసర్ కె.సూర్యప్రకాశ్‌గౌడ్, ముంబైలోని కేవీఐసీ సంస్థ మాజీ డైరెక్టర్ ఎ.కె.ద్వివేదీ, కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్ మర్రి మల్లికా రెడ్డి, కార్తీక్, రాజేందర్, ఎం.వెంకటేశ్వ రెడ్డి, మహేంద్ర, డాక్టర్ శర్మ పాల్గొన్నారు.






మరిన్ని జోన్ వార్తలు 14లో..



ఎంఎల్ ఆర్ ఐటీ కళాశాలకు లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సెంటర్ మంజూరుకావడంతో కళాశాల సెక్రటరీ మర్రి రాజశేఖర్ రెడ్డిని అభినందిస్తున్న ప్రొఫెసర్లు, అధికారులు

# ఎంఎల్ఆర్ఐటీకి ఇంక్యుబేటర్ సెంటర్

**దుండిగల్, నమస్తే తెలంగాణ:** మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలకు మినిస్ట్రీ ఆఫ్ స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వశాఖ లైవ్లీ హుడ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సెంటర్‌ను మంజూరుచేసింది. దక్షిణ భారతదేశంలో తమకే ఈ అవకాశం దక్కడంపై కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తంచేసింది. ఈ ఇంక్యుబేటర్ సెంటర్‌తో గ్రామీణ భారతావని నుంచి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు యువతకు ఆయారంగాల్లో శిక్షణ ఇవ్వను న్నారు. సొంతంగా వ్యాపారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటుచేసుకొని ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని స్కీమ్ ఫర్ ప్రమోటింగ్ ఇన్నోవేషన్, రూరల్ ఇండస్ట్రీ, ఎంటర్‌ప్రైజెస్ (ఏఎస్పీఐఆర్ఈ)లో అమలుచేస్తున్నట్టు నేషనల్ రీసెర్చ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్డీసీ) చైర్మన్ పురుషోత్తం తెలిపారు.

# ఎంఎల్‌ఆర్‌ఐటీలో లైవ్‌లీహుడ్ బిజినెస్ ఇంక్యూబేటర్ సెంటర్



ప్రాజెక్ట్ అధికారులతో మర్రి రాజశేఖర్‌రెడ్డి

**దుండిగల్, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి):** దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో లైవ్‌లీహుడ్ బిజినెస్ ఇంక్యూబేటర్ సెంటర్‌ను ఎంఎస్ఎంఈ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆ కళాశాల ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం కళాశాలలో లైవ్‌లీహుడ్ బిజినెస్ ఇంక్యూబేటర్ సంబంధించిన ప్రభుత్వ అధికారులతో సమావేశం జరిగింది. ఎన్ఆర్‌డీసీ చైర్మన్ పురుషోత్తం మాట్లాడుతూ ఎంఎల్‌ఆర్‌ఐటీలో నెలకొల్పే బిజినెస్ ఇంక్యూబేటర్ సెంటర్‌లో గ్రామీణ యువతీయువకులకు ఉపాధి కల్పించేందుకు తగిన శిక్షణను ఇస్తారన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఎంఎల్‌ఆర్‌ఐటీలో నెలకొల్పే ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందినవారికి వివిధ రంగాల్లో ఉపాధి కల్పించే విధంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి కె.లక్ష్మీనారాయణ, ఎన్ఐఎం ప్రొఫెసర్ సూర్యప్రకాష్‌గౌడ్, మాజీ డైరెక్టర్ ఎ.కే ద్వివేది, శ్రీనివాసరావు, ఎంఎల్‌ఆర్‌ఐటీ అధ్యాపకులు

# 'యువతకు ఉపాధి కల్పిస్తేనే వ్యవస్థ బలోపేతం'



సమావేశంలో పాల్గొన్న ఎన్‌ఆర్‌డీసీ ఛైర్మన్ పురుషోత్తం తదితరులు

**దుండిగల్, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఆర్‌డీసీ) ఛైర్మన్ పురుషోత్తం అన్నారు. దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాలలో త్వరలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సెంటర్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ భారతావనిలో నిరుద్యోగాన్ని రూపుమాపడమే అని అన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ, నిమ్స్ ప్రొ. సూర్యప్రకాష్‌గౌడ్, ముంబై కేవీఐసీ మాజీ డైరెక్టర్ ద్వివేది, కళాశాల కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.